# PRESS NOTE

తేదీ: 26.07.2025

ఈ రోజు (26.07.2025) మావోయిస్ట్ పార్టీలో సుమారు 34 సంవత్సరాలు పైగా పని చేసిన సీనియర్ మావోయిస్టు జోలిగె నాగరాజు @ కమలేశ్ (రాష్ట్ర జోనల్ కమిటీ సభ్యుడు SZCM మరియు తూర్పు బస్తర్ డివిజనల్ కమిటీ ఇన్‌ఛార్జ్), స్వస్థలం పోరంకి, పెనమలూరు మండలం, కృష్ణా జిల్లా మరియు ఆయన భార్య మేడక జ్యోతీశ్వరి @ అరుణ (డివిజనల్ కమిటీ సభ్యురాలు DVCM మరియు MAPOS ఇన్‌ఛార్జ్, తూర్పు బస్తర్), స్వస్థలం కప్పలదొడ్డి గ్రామం, గూడూరు మండలం, కృష్ణా జిల్లా — వీరు ఇద్దరూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ శ్రీ హరీష్ కుమార్ గుప్తా, ఐపీఎస్ ముందు లొంగిపోయారు.

కమలేశ్, ప్రస్తుతం తూర్పు బస్తర్ డివిజనల్ కమిటీకి ఇన్‌ఛార్జ్‌గా పనిచేస్తూ, దండకారణ్య స్పెషల్ జోనల్ కమిటీలో SZCM హోదాలో ఉన్నారు. మావోయిస్టు పార్టీ వైఫల్యాలు మరియు కేంద్ర కమిటీ విధానాలపై విసుగు చెంది, ఈ సిద్ధాంతం ఇక చలామణిలో అవ్వదని గ్రహించి లొంగిపోయారు. ఆయన భార్య అరుణ, MAPOS (మొబైల్ అకడమిక్ పొలిటికల్ ఆర్గనైజేషన్ స్కూల్)కి ఇన్‌ఛార్జ్‌గా పనిచేస్తూ, అదే విధంగా పార్టీ వైఫల్యాల పట్ల నిరాశ చెందారు.

కమలేష్ పై ఆంధ్రా ప్రదేశ్ లో 20 లక్షల రూపాయల రివార్డు మరియు అరుణ పై 5 లక్షల రూపాయల రివార్డు ఉన్నాయి.

లొంగిపోయిన దంపతులకు తక్షణ ఉపశమనంగా ఒక్కొక్కరికి రూ.20,000 చొప్పున చెక్కులను డీజీపీ అందజేశారు. వీరి పూర్తి వివరాలు Annexure-1లో ఇవ్వబడ్డాయి.

అల్లూరి సీతారామరాజు జిల్లాలో ఆపరేషన్ బృందాలు గత వారంలో రికవరీ చేసిన ఆయుధాలను డీజీపీ శ్రీ హరిశ్ కుమార్ గుప్తా గారికి అధికారులు చూపించారు. వీటిలో మొత్తం 18 ఆయుధాలు ఉన్నాయి 1 AK-47, 2 BGLలు, 5 SLRలు, 2 INSAS రైఫిళ్లు, 606 లైవ్ రౌండ్లు, 37 కిలోల కార్డెక్స్ వైర్లు మరియు ఇతర పరికరాలు. ఇవన్నీ ఖచ్చితమైన ఇంటెలిజెన్స్ సమాచార ఆధారంగా స్వాధీనం చేసుకున్నారు. ఈ ఆయుధాలు అన్నీ గత మూడు నెలల్లో పోలీసు ఫైరింగ్ నుండి తప్పించుకున్న మావోయిస్టులకు చెందినవి. వివరాలు Annexure -2లో ఉన్నాయి.

ఈ మధ్య లొంగిపోయిన మడకం దేవా @ భగత్ (డివిజనల్ కమిటీ సభ్యుడు) సహా 13 మంది UG కేడర్‌కు రూ.22 లక్షల విలువైన చెక్కులను డీజీపీ అందజేశారు. గత ఏడాది కాలంలో మొత్తం రూ.64 లక్షల నజరానాను వివిధ హోదాల్లో లొంగిపోయిన 48 మంది కేడర్‌కు అందజేశారు. వీరి వివరాలు Annexure -3లో ఉన్నాయి.

డీజీపీ శ్రీ హరీశ్ కుమార్ గుప్తా మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ లో ఈ మధ్య కాలం లో 5 సార్లు ఎదురు కాల్పులు చోటుచేసుకున్నాయనీ, ఇందులో ఆరుగురు మావోయిస్టులు మృతి చెందగా, వారిలో కేంద్ర కమిటీ సభ్యుడు ఉదయ్, రాష్ట్ర కమిటీ సభ్యులు అరుణ మరియు జగన్, డివిజనల్ కమిటీ కార్యదర్శి రమేశ్ ఉన్నార చెప్పారు. అలాగే వీరి నుండి 8 ఆయుధాలు స్వాధీనం చేసుకున్నామని చెప్పారు, ఏడుగురు UG కేడర్ అరెస్ట్ కాగా, నలభై UG కేడర్ లొంగిపోయారు. అరెస్టయిన వారిలో ఒకరు డివిజనల్ కమిటీ కార్యదర్శి, ఇద్దరు ఏరియా కమిటీ సభ్యులు, ముగ్గురు యాక్షన్ టీం సభ్యులు ఉన్నారు. లొంగిపోయిన వారిలో ఇద్దరు డివిజనల్ కమిటీ కార్యదర్శులు మరియు పదిహేను మంది ఏరియా కమిటీ సభ్యులు ఉన్నారు.

డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్, ఆంధ్రప్రదేశ్ పోలీసు శాఖ LWE (Left Wing Extremism) ఫ్రంట్‌లో చూపించిన అద్భుత ఫలితాలు సాధించిన అధికారులను ప్రశంసించారు.

మావోయిస్టు UG కేడర్ అందరికనీ లొంగిపోవాలని డీజీపీ విజ్ఞప్తి చేశారు. సరెండర్ పాలసీ ప్రకారం వారి లొంగుబాటుకు ఆంధ్రప్రదేశ్ పోలీస్ శాఖ సహకరిస్తుందని చెప్పారు. వారి పై ఉన్న రివార్డ్ తో పాటు, ఇంటి స్థలం మరియు ఉపాధి అవకాశాలు కూడా కల్పిస్తామని చెప్పారు.

ప్రస్తుతం మావోయిస్టు పార్టీలో వివిధ రాష్ట్రాల్లో పని చేస్తున్న ఇరవై మంది AP స్థానికులు ఉన్నారు, అందులో అయిదు మంది SZCM హోదాలో ఉన్నారని చెప్పారు.

ఈ ప్రెస్ మీట్‌లో శ్రీ. సి హెచ్ శ్రీకాంత్, IPS (IGP, Operations), శ్రీ ఎస్.వి. రాజశేఖర్ బాబు, IPS (CP NTR విజయవాడ), శ్రీ పి.హెచ్.డి. రామకృష్ణ, IPS (IGP Intelligence), శ్రీ గోపీనాథ్ జట్టి, IPS (DIG విశాఖపట్నం రేంజ్), పోలీస్ సూపరింటెండెంట్లు మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు.

★★★